కడుపు దీపుచే నీరీతి శోకానలదందహ్యమానమానసులై యిక్కార్య మాచరించుకొనుటకును, మానుటకును, జాలనినీతలిదండ్రులను రాజ్యసంపదలచే సకల సౌఖ్యంబులను నిరంతరాయ మనుభవింపం జేయునుపాయము నారసి, యెట్టులనైన నోదార్చవలెను; కాని యీరీతి మతింతసోకోద్రేకములగుమాటల నాడుటన్యాయమా?

కనకాంగి—(రహస్యముగా) భాసురాంగీ! ఈదురాత్ముని కీమెను జంపించుట యందే వేడుక కలిగిన ట్లున్నదే! కాని యీపె జ్ఞానగర్భితము లగుమాటల విననుబ్రత్యుత్తరమునకేమియు సందుతేకుంటయే కాక, యొకవిధ మైనశౌర్యము నభిమానమును, జన్యము లయి, సాహసధైర్యములను మొల్కలెత్తించు చుండెనే! ఆహా! ఎంతదురవస్థవచ్చినది.

భా—చెలీ! నా కీపలుక్కులేమియో? కాని హృదయసంతాపమును బెల్లుబ్బం జేయుచు, నణంచిన నణంగక వెల్లివిరియుచుండెనే?

కృ—అయ్యా! శోకమును సమూలముగం బీకి వేయుటకై నే నెంతధైర్యరసోచితముగం బల్కినను, దదభివృద్ధినే చేయుచుండెనా? మ ఱెందుల కీజాగు? తెం డావిషపాత్రము. క్రోలి నిర్వృతి నొందెదంగాక. (అని తనలోం దండ్రి నుద్దేశించి) పాప! మీకనైన నేవిధ మైనకష్టములు లేక సుఖంబుండుభాగ్య మున్నదియో? లేదో? నాకై యెంతవంత నొందుదురో? అనురాటిబాసిన యింక నెన్ని చిక్కులు వెట్టుదురో? (పైకి) (కన్నీటితో) నాయనగారూ!

ఉ. నే నుదయించు టాదిగ గణింపంగరానిమహావిపత్తు లె
న్నో? నయశాలులై కొనిసకమున్నత శోకపయోధి నీద నిం
తేసియుం జాల కిట్లు గృశికయింపిరి; యింకను మీశరీర మెం
తేనియు దుఃఖముర్విం సయిప; కదీపయి నాకుం దపింప కుండుడీ.

భీ—(దుఃఖముతో) అమ్మా! నా కట్టిదుఃఖము శాంతించును?

ఉ. సందడి లేని నీభవనకసంతతిం గాంచిన ; భక్తి యుక్తి నీ
చందము నారయం ; గడుంబకసం దగున ర్తన జ్ఞప్తిం గొన్న; నిం
పందంగం జాలునీపలుకుకలాదిగం జేకొన; ఖేద మీపయిం
డింగుపడంగం జేయుట కశడింది గదే? యను లోం దలంచినన్.

(అని కౌంగిలించుచు)

కృ—జనకా! ఇందుల కింతవంత నొందనేలా? (అని సఖులచేతులం బట్టుకొని)

వైరివారరమా! సిరికాపురమా! ఉదయపురమా! మీకివియా పాటులు? హా! విధీ! హతవిధీ!

సీ. బాప్పరావలువంశవారాశి కీరితి
దుర్దశ లబ్బెఁగా? తులువనలువ!
ఆ ప్రభాసింగునాఁ డవతరించిన రాచ
కొలమునకా? వంత? తులువనలువ!
సదమలవీర్యగాడుదయపురమున కీ
దొర లేకపోవుటా? తులువనలువ!
ఖరతరఖడ్గమ్ము లోఁజలలోపునఁ ద్రుప్పు
తోఁ బడియుండుటా? తులువనలువ!
గీ. కాలునకు మెడ లంకెలు గట్టిపెట్టఁ
బున్నెముల నీటఁ ద్రోయంగఁ బుట్టినట్టి
కూళ తానట్టియామ గాకటీలఁ దట్టి
దొరతనము నిచ్చి మెచ్చుటా? తులువనలువ!

హా! భారతమాత! సద్గుణవ్రాత!

సీ. ఓషధివ్రాతము హేమోల్లసద్రత్నాళి
కాంచనగిరుల భరించి నావు
కాళిదాసాదిసత్కవులభారంబెల్ల
మోసి, సత్కీర్తిని డాసినావు
గంగానదీకోటిగలింగాకతస్థలీ
సంగామలతచేఁ జెలంగినావు
నిస్సారమనక మనస్సారమిడుసస్య
సంతతి నీయంగఁజాలినావు
గీ. మగటిమికి శేవ యగురాజ మాన్యకోటిఁ
గంటివే! యమ్మ! ముదిమినిఁ గంటివిప్డు;
దానిచే సిట్టివారలు దనరి రహాహా!'
మహితగుణజాత! భారతమాత! పూత!

